క్లుప్తంగా

టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన రమేష్‌నాయక్

చిల్పూరు : తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనును శనివారం జిల్లా దిశ కమిటీ మెంబర్ మాలోతు రమేష్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఫత్తేపూర్(గార్లగడ్డ తండా)పంచాయతీ పరిధిలోని మల్లన్నగండిని టూరిజంగా ప్రకటించాలని కోరగా సానుకూలంగా స్పందించడమే కాకుండా త్వరలో మల్లన్నగండిని సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షుడు భూక్య విజయ్, మాలోతు రాజు ఉన్నారు.

చెక్కు అందజేత

తరిగొప్పుల : మండలకేంద్రం శివారు కనీల కుంటకు చెందిన కలకుంట్ల కుమార్‌కు మంజూరైన రూ.51,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీపీ అరితాసుదర్శన్‌గౌ శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, జొన్నగోని కిష్టయ్య, లింగం, బీరెడ్డి జార్జిరెడ్డి, పాల్గొన్నారు.

ఘననివాళి

దేవరుప్పుల : కరీంనగర్ బదనకల్ పోలీసు ఎన్‌కౌంటర్‌లో సీపీఐ(ఎంఎల్) జనశక్తి నేత రియాజ్‌తో పాటు అసువులు బాసిన పెద్ది యాదగిరి అలియాస్ రాజు 18వ వర్ధంతి స్వగ్రామమైన కడవెండిలో కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ది పిచ్చమ్మ, ఆంజనేయులు, రవీందర్, వెంకన్న, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

పాలాభిషేకం

లింగాలఘణపురం : ప్రభుత్వరంగ సంస్థల్లో రజకులు బట్టలు ఉతికే విధంగా ఉండే జీఓ 102ను విడుదల చేయడంపై శనివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి రజకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రజక రిజర్వేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరయ్య, నాయకులు అంజయ్య, శంకరయ్య, భద్రయ్య, నాగరాజు, పాల్గొన్నారు.

ప్రసాదం అందజేత



జనగామ : ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షిస్తూ జనగామ నుంచి యాదాద్రి వరకు పాదయాత్ర చేసి లక్ష్మీనర్సింహస్వామికి మొక్కులు చెల్లించుకొని తెచ్చిన ప్రసాదాన్ని గులాబీశ్రేణులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి అందజేశారు. తన శ్రేయస్సు కోసం పార్టీ శ్రేణుల తోడ్పాటు పట్ల జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఆర్థిక పురోగవృద్ధి పొందాలి

చిల్పూరు: ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొందుతూ వాటితో స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక పురోగవృద్ధిని పొందాలని సర్పంచ్ ఏదునూరి రవీందర్ అన్నారు. మండలంలోని లింగంపల్లిలోని రైతు వేదికలో శనివారం శాంతి గ్రామైక్య సంఘం 19వ వార్షికోత్సవం నిరోష అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలుగా మాటూరి రమాదేవి, కార్యదర్శి మంజుల, కోశాధికారి మానస, ఉపాధ్యక్షురాలు సునిత, సహాయకార్యదర్శి మంజుల ఎన్నికయ్యారు.

'బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగం రద్దు'

పాలకుర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గెలిచి భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.మూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు రొయ్యల రాజు అధ్యక్షతన గీత కార్మిక సంఘం భవనంలో పార్టీ రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. తెలంగాణలో లిబరేషన్ పోటీ చేస్తున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మారెపల్లి మల్లేష్, అనంతోజు రజిత, జీడి సోమయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పాలకుర్తి టౌన్: తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వరంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శోభారాణి అన్నారు. శనివారం స్థానిక పార్టీ మండల కార్యాలయంలో పార్టీలో చేరబోతున్న ఝాన్సీరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నుంచి కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.

వైద్యశిబిరం

జనగామ రూరల్ : జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకిర్యాలలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె, ఆడవారిలో బెస్ట్ కేన్సర్ ,ఈసీజీ, వంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. మండలంలోని 25 మంది ఆర్‌ఎంపీ వైద్యులను శనివారం సన్మానించారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్‌-4 పరీక్ష



బచ్చన్నపేట : పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/లింగాలఘణపురం/బచ్చన్నపేట : జిల్లా కేంద్రంతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాలఘణపురం, బచ్చన్నపేట మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన గ్రూప్‌-4 పరీక్షల ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు 2544 మందికి 2114 మంది పరీక్షకు హాజరు కాగా 430 మంది పరీక్షకు గైర్హాజర్ అయ్యారు. ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ రాఘవేందర్, పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. సెయింట్ థామస్ హైస్కూల్ సెంటర్‌లో మొదటి పేపర్ పరీక్ష 12.30 గంటలకు ముగించాల్సి ఉండగా వేలి ముద్రణలో సేకరణలో భాగంగా అరగంట ఆలస్యంగా బయటకు వచ్చారు. బచ్చన్న పేటలోని తుమ్మబాల పాఠశాలలో జనగామకు చెందిన గౌరగల్ల ప్రభాకర్, గుగులోత్ రాజు, బాల్నె రవిలు ఒరిజినల్ ఐడెంటీ కార్డులను తీసుకరాకపోవడంతో వారిని పరీక్ష కేంద్రానికి అనుమతించ లేదు. అలాగే వాణి పాఠశాలలో నర్మెటకు చెందిన బండి రవళి ఉప్పల్ నుంచి రాగా ఆలస్యం కావడంతో పరీక్ష కేంద్రంలోకి అధికారులు అనుమతించలేదు. పరీక్షా కేంద్రాలను జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, నర్మెట సీఐ నాగబాబు, ఎస్సైలు శ్రవణ్‌కుమార్, అనిల్ కుమార్‌లు పర్యవేక్షిస్తూ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ గంగాభవాని పరీక్ష ప్రశ్నాపత్రాలను పోలీసుల భద్రత మధ్య తీసుకురావడం జరిగిందన్నారు. పాఠశాలల ప్రిన్సిపాళ్లు తాటికొండ జోసఫ్, కృష్ణవేణి, సుమలత, అధికారులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి : అభ్యర్థులకు సూచనలిస్తున్న ఎస్సై



లింగాలఘణపురం : పరీక్షకు పరిగెత్తుకుంటూ..



స్టేషన్‌ఘన్‌పూర్ : అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్

ప్రజావైద్యులుగా గుర్తింపు తెచ్చుకోవాలి



జనగామ : డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజావైద్యులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించి ప్రజా వైద్యులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధీర్, స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ సంధ్య, వైద్యులు పాల్గొన్నారు. అనంతరం ఐదు మండలాలకు చెందిన 52 మందికి రూ. 25 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను శనివారం జనగామ ఏరియా ఆస్పత్రి సుపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు స్టేషన్‌ఘన్‌పూర్ వైద్యబృందంతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సంధ్య, మానస, ప్రసన్న, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

వైద్యవృత్తి పవిత్రమైంది

జనగామ: వైద్య వృత్తి చాలా పవిత్రమైనది.. మనిషికి తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ప్రసాదిస్తారని వాసవీ వనితా క్లబ్ గెలాక్సీ అధ్యక్షురాలు తొడుపునూరి కవిత అన్నారు. శనివారం డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అశోక్‌కుమార్, కార్యదర్శి కలకుంట్ల అన్నపూర్ణ, కోశాధికారి వంగపల్లి అనిత, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వేణు, కార్యదర్శి తొడుపునూరి ప్రసాద్, గట్టు శ్రీనివాస్, నవీన్, సంజయ్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : ప్రజాసేవలో వైద్యుల పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. భిక్షపతి, రాజేందర్, శీనయ్య, పాల్గొన్నారు.

రఘునాథపల్లి: రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు దైవంతో సమానమని స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఉపేందర్‌గుప్తా, లయన్ శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్, పాల్గొన్నారు.

దేవరుప్పుల : నిత్యం ప్రజల ముంగిట గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం ఆర్‌ఎంపీ దారావత్ రాజేందర్‌నాయక్‌ను సన్మానించారు. పట్టాభిరామిరెడ్డి, వీరారెడ్డి, పెద్ద ఉప్పల్‌రెడ్డి, సత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

'కొమ్మూరి భూకబ్జాలకు పాల్పడలేదు'



నర్మెట : మాట్లాడుతున్న గంగం నర్సింహారెడ్డి

నర్మెట: ఎమ్మెల్యేగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారే గానీ భూకబ్జాలకు పాల్పడలేదని, మండలంలోని రిజర్వాయర్ల నిర్మాణానికి కృషి చేసింది సైతం ఆయనేనని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక కేఎస్సార్ గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు తన సొంత డబ్బులతో స్థలం కొనివ్వడంతోపాటు సొంత ఖర్చులతో రీసర్వే చేయించి మాజీ సీఎం వైఎస్సార్ చొరవతో మండలంలో నాలుగు రిజర్వాయర్ల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. సమావేశంలో చెవుల పరశురాములు, జైపాల్‌రెడ్డి , చంద్రమౌళి, రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీధర్, లాలు, బాల్‌సింగ్, లక్ష్మీనారాయణ, లక్ష్మి, పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి

తరిగొప్పుల : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే బీఆర్‌ఎస్ మండల నాయకులు బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు వగలబోయిన యాదగిరి సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ మండల నాయకులు చేసిన వాఖ్యలపై స్పందించిన ఆయన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ఇంద్రారెడ్డి, పోశిరెడ్డి, లుకా, వీరన్న, కనకాచారి, నర్సింహులు, రాజు,అయిలయ్య, సాయిరెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పీఏసీఎస్

బచ్చన్నపేట : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రగతి పథంలో నడుస్తుందని ఆ శాఖ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ గుప్త అన్నారు. శనివారం సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా స్థానిక పీఏసీఎస్ భవనం ఎదుట జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘంలో నూతన సభ్యత్వాలను ప్రారంభించామని, సభ్యత్వం తీసుకునే వారు రూ.550లను చెల్లించాలని సూచించారు. అలాగే 2014 నుంచి సహకార సంఘంలో వివిధ రుణాలు తీసుకున్న వారు రెన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు నేరుగా వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, డైరెక్టర్లు సిద్దిని రాములు, శ్యాంసుందర్ రెడ్డి, బాల్‌చందర్, ప్రభాకర్, సీఈఓ బాలస్వామి, నరేందర్ పాల్గొన్నారు.

వైభవంగా వారకల్యాణం

చిల్పూరు: శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం భక్తుల సమక్షంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు స్వామివారికి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. హనుమకొండకు చెందిన గంట ఐవ్వన్‌రెడ్డి, భరత్‌రెడ్డి-అలేఖ్యరెడ్డిలు అన్నదానం చేశారు. శాశ్వత దాతలు సంగోజు మోహన్‌చారి, గుల్లపల్లి శ్రీనివాస్, రఘువీర్, తరుణి శ్రీను, చిర్ర నాగరాజు, జంగిటి కుమార్, కుంచాల సంపత్‌రాజు, గట్టయ్య, వాసు, అశోక్ పాల్గొన్నారు.

ఖమ్మం జనగర్జన సభను జయప్రదం చేయాలి



దేవరుప్పుల : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

దేవరుప్పుల/చిల్పూరు/కొడకండ్ల: ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే జనగర్జన సభకు ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలని దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు, వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, చిల్పూరు మండల పార్టీ నాయకుడు సాదం గట్టయ్య, దేవి తిరుపతిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దరావత్ రాజేష్‌నాయక్, పిలుపునిచ్చారు. దేవరుప్పులలో జనగామ -సూర్యాపేట రహదారిలో జనగర్జన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశాల్లో మంతెన లవన్‌కుమార్, బానోతు బాలరాజు, సాంబారి రాజేశ్వర్, కుమ్మరి కుంట్ల రాజయ్య, పవన్, కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, ఎస్సీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్, మహ్మద్ షబ్బీర్, యూత్ మండల అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీనియర్ నాయకులు కొడగాని సోమనర్సింహ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ,యూత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు దూదిమెట్ల యాకేష్, దేశగాని హరగోపాల్, రాము, శివ, అనీల్‌రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

రఘునాథపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులు ఉన్నారని తమ పిల్లలను స్వగ్రామంలోని బడికి పంపాలని మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను సూచించారు. శనివారం మండలంలోని జాఫర్‌గూడెం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల గ్రామంలో ప్రైవేట్ పాఠశాల బస్సులను అడ్డుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్న హెచ్ఎం శాగ కైలాసం, సర్పంచ్ శాగ సునితరాజు, ఉప సర్పంచ్ స్వప్న, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేష్‌లను అభినందించారు. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రత్యేక విద్యా వలంటీర్‌ను ఏర్పాటు చేశామన్నారు. 5వ తరగతుల లోపు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తే ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. సమావేశంలో ఉపాధ్యాయుడు భద్రు, ఎదునూరి సమ్మయ్య, కారోబార్ బిక్షపతి, ఓరుగంటి రాజు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్

పాలకుర్తి : గ్రామాల్లో తిరుగుతూ బీజేపీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు. శనివారం మండలంలోని వావిలాలలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, బూత్‌స్థాయి కమిటీల్లో ఎలా ఉండాల్లో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్. పట్టణ అధ్యక్షులు దుంపలి సంపత్, పూర్తి సహాయ కార్యకర్త విజయ్, కిసాన్ మోర్చా, మండల అధ్యక్షుడు పెంతల మహేందర్, శ్రీకాంత్, సతీష్, పాల్గొన్నారు.

రానున్నది బీజేపీ ప్రభుత్వమే...

నర్మెట : రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కేంద్ర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కారు తప్పదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ యోజనలో భాగంగా సిద్దిపేట జిల్లా చేర్యాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో మండలానికి చెందిన పలువురు బీజేపీలో చేరడమే అందుకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో కొన్నె రాజు, కరుణాకర్, రాజూ నాయక్, అవినాష్, షాతెల్లి రాజు, అరవింద్, జహంగీర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

చిల్పూరు: రానున్న ఎన్నికల వరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలోని మహిళా కమ్యూనిటీ భవనంలో శనివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యతను చేపట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు తాళ్లపల్లి సమ్మయ్య, వెంకటయ్య, జనగాం యాదగిరి, సంపత్, గజ్జెల దామోదర్, గడ్డమీది అశోక్, రాజ్‌కుమార్, కడియం యువసేన నాయకులు ఇల్లందుల విజయ్, క్రాంతికుమార్, భూక్య తిరుపతి, శ్రీనివాస్, దోమ రవీందర్‌రెడ్డి, సమ్మయ్య, నాగరాజు, గుంటి భీములు, మల్లయ్యరాజు, నాగభూషణం రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, సుగ్రీవాచారి, రాకేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

లింగాలఘణపురం : మండల కేంద్రానికి చెందిన కడకంచి కుమార్ (35) మతిస్థిమితం సరిగాలేక శనివారం వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కుమార్ గత కొన్నేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక చికిత్స పొందుతున్నాడు. గత వారం రోజులుగా పరిస్థితి మరింత అదుపుతప్పడంతో మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లనీయకుండా అడ్డుకున్నప్పటికీ తప్పించుకొని ద్విచక్రవాహనంపై వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. సమీపంలోని మేకల కాపరి గమనించి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ప్రవీణ్ పంచనామా నిర్వహించి జనగామ ఆస్పత్రి కి తరలించారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల జీపీ పరిధిలోని గేమ్యతండా రోడ్డులో శుక్రవారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు. చిన్నపెండ్యాల, గేమ్యతండాకు చెందిన తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి మహేందర్, మామిడాల శ్రీపతి, మామిడాల రాంగోపాల్, శాగ విజయ్, మాలోతు బొందయ్య, యాకూబ్‌లు నిర్జన ప్రదేశంలో పేకాట ఆడుతుండగా దాడిచేసి వారిని అరెస్ట్ చేసి వారినుంచి రూ. 40 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'పచ్చిరొట్ట'తో బహుళ ప్రయోజనాలు

దేవరుప్పుల : పచ్చిరొట్ట ఎరువుతో రైతులు బహుళ ప్రయోజనాలు పొందుతారని వ్యవసాయశాఖ విస్తీర్ణాధికారి సూదగాని సాగర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పచ్చిరొట్ట ఎరువు క్షేత్రసందర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుతో ప్రాథమికంగా నేలకు పోషకాలు అందించడమే గాక సేంద్రీయ పదార్థాన్ని పెంపొందిస్తుందన్నారు. పచ్చిరొట్ట పంటను 30-40 రోజులప్పుడు పూత దశలో కలియదున్నాలని, తద్వారా ఆకుపెంట, నత్రజని పెరుగుదలతో నేల సత్తువ, నిర్మాణం వృద్ధి చెందుతుందన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చిరొట్ట పంటను కలియదున్నడంతో ఎకరాకు సిఫారసు చేసిన యూరియాలో ఒక బ్యాగు తగ్గించుకోవచ్చన్నారు. ఎకరాకు 12-15 కిలోల విత్తనం వేసి పూత దశలో కలియదున్నడంతో పది టన్నుల పచ్చిరొట్ట తయారై టన్నుకు సుమారు ఆరు కిలోల నత్రజని, 1-1.5 భాస్వరం, 5 కిలోల పొటాష్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు గిరియాదవ్, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సూత్రధారులను సస్పెండ్ చేయాలి

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటకు చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్య హత్యకు సూత్రధారుడైన సర్పంచ్ గట్టు మంజుల భర్త మల్లేశంను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ అన్నారు. శనివారం మృతుడు రామకృష్ణయ్య ఇంటి ఆవరణలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ఎవ్వరికైనా ఉంటుందన్నారు.

అరవింద్ ఫౌండేషన్ తోడ్పాటు

దేవరుప్పుల : ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థుల ప్రతిభావంతులకు మర్రి అరవింద్ ఫౌండేషన్ తోడ్పాటు అభినందనీయమని లయన్స్ క్లబ్ దేవరుప్పుల అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి అనారు. శనివారం స్థానిక హై స్కూల్‌లో 2022-23 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో 9.7 జీపీఏ సాధించిన మండల టాపర్ చిత్రజకు ఫౌండేషన్ సహకారంతో రూ.10 వేల ప్రోత్సాహకాన్ని అందించారు.

స్వచ్ఛంద కార్యక్రమానికి సమాజానికి మేలు

నర్మెట : స్వచ్ఛంద కార్యక్రమాలు సమాజానికి మేలు చేస్తాయని, యువత స్ఫూర్తిగా ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య జనగామ అధ్యక్షుడు బానోత్ రవినాయక్ అన్నారు. మల్కపేటలో శనివారం మొక్కలు నాటి పేదలకు దుస్తులు, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందచేశారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట : మండలంలోని రామచంద్రాపూర్‌లో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు దాసారం చంద్రయ్య కుటుంబ సభ్యులకు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి

సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

స్టేషన్‌ఘన్‌పూర్ : సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని ఆ క్లబ్ అధ్యక్షులు లయన్ యు వాన్ జాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక బస్టాండ్‌లో డయాబెటిక్ క్యాంపు ఏర్పాటు చేసి 50 మందికి ఉచిత పరీక్షలను నిర్వహించామన్నారు. అలాగే ఇందిరానగర్‌లోని ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశామన్నారు.

స్థల దాతకు సన్మానం

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో స్థల దాత గొంగిడి దామోదర్‌రెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి పాఠశాల ప్రహరీలో ఉన్న స్థలాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డిని శనివారం సర్పంచ్ అంబాల ఆంజనేయులు పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి అభినందించారు.

తరిగొప్పుల : చేర్యాల మార్కెట్ కమిటీ సభ్యుడిగా వంగ రామరాజు, బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్‌గా జొన్నగోని కిష్టయ్య ఇటీవల నియమితులు కాగా వారిని కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు.

అవార్డులు ప్రతిభకు చిహ్నాలు

జనగామ : అవార్డులు, పురస్కారాలు ప్రతిభావంతుల పని తీరుకు చిహ్నాలు.. భవిష్యత్‌లో ఉత్సాహంగా పని చేయడానికి ప్రోత్సాహకాలని లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ ఎం.విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని నందన్‌గార్డెన్‌లో 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పర్షరాములు అధ్యక్షతన జరిగిన అవార్డ్స్ నైట్ ప్రశంస వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నూతన చైర్మన్ తీగల మోహన్‌రావు, జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్‌రావు, వైస్ గవర్నర్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

జనగామ రూరల్: మహిళలు ఆర్థికంగా బలోపేతం అయి వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఏడీఆర్‌డీఓ నూరుద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని వడ్లకొండలో శ్రీభారతి వీఓ మహిళ సంఘంలోని 7 సంఘాలకు రుణాలు అందజేశారు. ఒక్కో సంఘానికి రూ.20 లక్షల చొప్పున రూ.1 కోటి 40 లక్షలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారెద్దు, ఏపీఎం ఇందిరా పాల్గొన్నారు.

పేదింటి విద్యార్థినికి చేయూత

పాలకుర్తి: నీట్‌లో సత్తాచాటి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేదింటి విద్యార్థినికి తెలంగాణ డిప్లొమా పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ చేయూతనందించి అండగా నిలిచింది. పాలకుర్తి మండలం గూడూరుకు చెందిన చెరిపల్లి శృతి నీట్‌లో మెరిట్ సాధించి వైద్యవిద్య అభ్యసించేందుకు అర్హత సాధించింది. అడ్మిషన్ చెల్లించే కనీస ఆర్థిక స్థోమత ఆ కుటుంబానికి లేదని తెలుసుకున్న తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కం ప్రధాన కార్యదర్శి నార్ల సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, అసోసియేషన్ నాయకులు స్పందించి రూ.50 వేల సహాయాన్ని చెక్కు రూపేనా టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్ అన్నమనేని గోపాల్‌రావు చేతుల మీదుగా విద్యార్థి శృతికి అందించారు.

ఐక్యతకు విఘాతం కల్పిస్తున్న రాజిరెడ్డి

రఘునాథపల్లి: మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజిరెడ్డి కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కల్పిస్తున్నాడని సీఐటీయూ మండల కన్వీనర్ పాదల నాగరాజు ఆరోపించారు. శనివారం స్థానిక బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రాజిరెడ్డి వైఖరిపై నిరసన తెలిపారు. అనంతరం టి.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా జనగామ షాప్ అండ్ గ్రేన్ మార్కెట్ హమాలీ యూనియన్ (సీఐటీయూ) అనుబంధంతో ఉందన్నారు. దీని వ్యవస్థాపక అధ్యక్షుడిగా పెంటయ్య స్థాపించిన యూనియన్‌లో రాజిరెడ్డి చేరి స్వార్థ ప్రయోజనాల కోసం హమాలీ కార్మికులకు మాయమాటలు చెప్పి తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.

జనగామ శాఖకు మార్చడం హర్షణీయం

తరిగొప్పుల : పంచాయతీ రాజ్ విభాగాన్ని రఘునాథపల్లి డివిజన్ నుంచి జనగామ పరిధిలో తీసుకురావడం హర్షణీయమని అందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి అన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు దామెర ప్రభుదాస్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ రాజ్ విభాగం రఘునాథపల్లి డివిజన్ పరిధిలో ఉండగా గ్రామంలో తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఎంబీ రికార్డులు నమోదు చేయడంలో సర్పంచులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు బానోతు రవి, లకావత్ నంద్యానాయక్, బెల్లం రాజు, పాల్గొన్నారు.

ఎంపీటీసీల బుజ్జగింపు.. యాదాద్రికి తరలింపు

- అక్కడే అవిశ్వాస నివారణకు సంప్రదింపులు

లింగాలఘణపురం: మండల పరిషత్ అధ్యక్షురాలు జయశ్రీ, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్‌పై అవిశ్వాస తీర్మానం లేకుండా ఎమ్మెల్యే రాజయ్య అసంతృప్తి ఎంపీటీసీలతో సంప్రదింపులు జరిపి సయోధ్య కుదిర్చారు. ఈనెల 4తో ఎంపీపీ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి కానుండడంతో గత నెల 24న నలుగురు కాంగ్రెస్, ఐదుగురు బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు కలిసి యాదాద్రిలో అవిశ్వాస తీర్మానానికి వ్యూహరచన చేశారు. ఆరోజు జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన వారు ఎంపీపీపై అసంతృప్తితో ఉన్నామంటూ సామూహిక ప్రకటన విడుదల చేశారు. అప్పటినుంచి అవిశ్వాస తీర్మానానికి సిద్ధమౌతున్నట్లు పసిగట్టిన ఎంపీపీ.. ఎమ్మెల్యేను సంప్రదించి పరిస్థితిని వివరించారు. ఈ క్రమంలో గత నెల 30న అసంతృప్తితో ఉన్న అధికార పార్టీ ఎంపీటీసీలు గండి మంగమ్మ, తీగల సిద్ధు, రాజిరెడ్డి, సోమలక్ష్మి లను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయానికి పిలిపించి చర్చించి ఎంపీపీ.. ఎంపీటీసీల మధ్య సయోధ్య కుదిర్చారు. శనివారం ఎంపీపీ ఆ నలుగురు ఎంపీటీసీలను యాదాద్రి దర్శనానికి తీసుకెళ్లి భవిష్యత్‌లో ఎలాంటి అవిశ్వాసానికి తావులేకుండా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఇందులో కడియం వర్గానికి చెందిన మరో ఎంపీటీసీని మాత్రం ఆహ్వానించలేదు.